విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 29, నవంబరు -2024 4 పేజీలు

రామ్మూర్తి నాయుడు దశదినకర్మలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ :చంద్రగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కీర్తి శేషులు నారా రామ్మూర్తి నాయుడు దశదిన కర్మ నారావారిపల్లెలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు పాల్గొని నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు.

మేకల కాపరి దారుణ హత్య

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని గానుగపెంట గ్రామానికి చెందిన బంక తిరుపాలు అనే వ్యక్తి బుధవారం తన మేకలను తీసుకొని అడవికి వెళ్ళాడు. అదే గ్రామంలో పశువుల కాపరి గురునాథం మాల్యాద్రి కాపు కాసి బంక మాల్యాద్రిని హత్య చేసి మేకలను అపహరించారు అపహరించిన మేకలను చిన్న అన్నలూరు అగ్రహారం గ్రామంలో రెండు మేకలను అమ్మగా అనుమానం వచ్చిన గ్రామస్తులు వీడియో తీశారు. సాయంత్రం అయినా ఇంకా ఇంటికి రాకపోవడంతో గ్రామస్తుల సహకారంతో అడవిలో ఎతుకేందుకు తన భార్య వెళ్ళింది. అడవి ప్రాంతంలో మృతి చెంది ఉన్న తన భర్తను చూసి కన్నీరు మున్నీరై రోధించింది. స్థానిక గ్రామస్తులు ఎస్సై వెంకట్రావుకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ హత్య జరిగిన తీరును సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేశారు.

చట్టాన్ని ఉల్లంఘించిన స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. గురువారం కలెక్టరుతన ఛాంబర్‌లో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిసిఎన్‌డిటి చట్టం నిబంధనల మేరకు స్కానింగ్ కేంద్రాలను నిర్వహించుకోవాలని, చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, ఎకో స్కానింగ్ నిర్వాహకులు పిసిపిఎన్‌డిటి చట్టం క్రింద ముందుగానే రిజిష్టరు చేసుకోవాలని సూచించారు. పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ వివరములను ఆన్‌ల్కైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ ముమ్మరంగా తనిఖీలు చేయుటకు పదిమంది అధికారులను నియమించినట్లు చెప్పారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు.ఈ సందర్భంగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించికమిటీ ఆమోదించింది.ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, మహిళా పోలీసు డిఎస్‌పి కెసిహెచ్ రామారావు, ఎన్‌జివో కవితారెడ్డి, డిఐఒ డాక్టర్ ఉమామహేశ్వరి, డెమో కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

కాకాణి అవినీతికి గ్రావెల్ గనులే ఆనవాళ్లు

విశాలాంధ్ర-ముత్తుకూరు :మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిలిసర్వేపల్లి నియోజకవర్గంలోని సర్వేపల్లి, ఈదగాలి పంచాయతీలలో అనుమతులు లేకుండా అక్రమంగా పేదలకు ఇచ్చిన భూములను అతి తక్కువ ధరకు తీసుకొని, భూములు ఇవ్వని వాళ్ళని బెదిరించి ఎకరాకు ఎంతో కొంత ఇచ్చి ఆ భూములలో కోట్ల రూపాయలు విలువ చేసే గ్రావెల్‌ను 15 నుంచి 20 అడుగుల లోతు తవ్వకాలు జరిపి కోట్లు గడిచారని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. గురువారం వెంకటాచలం మండలంలోని ఈదగాలి, సర్వేపల్లి పంచాయతీలలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపిన మాజీమంత్రి గోవర్ధన్ రెడ్డి అవినీతిని ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియా ముందుకు వచ్చి సోమిరెడ్డి అవినీతి చేశాడు అని మీడియా సమావేశాలు పెడుతున్నావంటే నిన్ను ఏమని పిలవాలో అర్థం కావడం లేదని గోవర్ధన్ రెడ్డి పై ఆవేదన చెందారు.గోవర్ధన్ రెడ్డి అవినీతి చేసింది నువ్వు, దోచుకున్నది నువ్వు ,నీ అనుచరులు, దానికి

2

విజ్ఞాన వీచికలు - సండే మార్కెట్ క్యాలండర్లు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 2010 నుండి 2024 వరకు సండే మార్కెట్ కమిటీ ప్రచురించిన 15 క్యాలెండర్‌లలోని విజ్ఞానాన్ని సంకలన రూపంలో విజ్ఞాన ప్రచురణలు ప్రచురించిన "విజ్ఞాన వీచికలు" సండేమార్కెట్ క్యాలండర్లు అన్న పుస్తక ఆవిష్కరణ సభ సండే మార్కెట్ సమావేశ హాల్‌లో గురువారం జరిగింది.విజ్ఞాన ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ జి మల్యాద్రి అధ్యక్షతన జరిగిన సభలో మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం పుస్తకావిష్కరణ చేశారు. తొలిప్రతిని తెలుగు భాషోద్యమనాయకులు చలంచర్ల భాస్కర్ రెడ్డికి అందజేశారు.ఈసందర్భంగావిఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విజ్ఞాన వీచికలు అన్న ఈ గ్రంథం ఒక కరదీపికగా ప్రతి ఒక్కరికి ఉపయోగపడతుందన్నారు. పాత్రికేయులు, రచయిత ఈతకోట సుబ్బారావు మాట్లాడుతూ ఈ విజ్ఞాన వీచికలు అన్న గ్రంథం –చరిత్ర, సంస్కృతి, వుద్యమాలు, ఆవేశం, ఆక్రందన, అధ్యయనం మొత్తం రంగరించి పోత పోసిన భండాగారంగావుందన్నారు. ఇది పెద్ద బాలశిక్ష కంటే అమూల్యమైనదన్నారు.తెలుగు భాషో ద్యమ నాయకులు చెలంచర్ల భాస్కర్ రెడ్డి మాట్లాడతూ సండే మార్కెట్ క్యాలండర్ల చాలా ప్రాశస్త్యమైనవని, వాటిని ఈ విధంగా గ్రంధస్తం చేయడం చాలా సంతోషమన్నారు.ప్రగతిశీల ప్రజావేదిక నాయకులుఎస్ చంద్రన్ మాట్లాడుతూ సండే మార్కెట్ క్యాలెండర్‌కు చాలా చరిత్ర ఉందని ఈ సండే మార్కెట్ క్యాలెండర్ సంకలనాన్ని తమిళ్ లోనికి అనువదించి మీ గ్రామాలలో మీ కుటుంబాలందరికి చేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలోసండే మార్కెట్ అధ్యక్షులు ఎం డి .హాఫీజుద్దిన్ సభ్యులు శరవణన్, మురుగేషన్, ముత్తు, నాగేంద్ర, సతీష్ కుమార్, గణేష్, రతీష్ , హరి, నాగుస్వామి తదితరులు పాల్గొన్నారు.

లక్కీ మద్యం షాపును తొలగించండి : సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: గత 24 రోజులుగా వాకర్స్ రోడ్‌లోని మద్యం షాపును ఎత్తివేయాలని నిరవధిక దీక్ష కు మద్దతుగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ ఆధ్వర్యంలో స్థానికులు, మహిళలునిర్వహిస్తున్న దీక్షకు మద్దతుగా దీక్షకు సంఘీభావం ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతన మద్యం పాలసీ తీసుకొచ్చి జనావాస, రద్దీ, మసీదులు దేవాలయంలు మదర్సాలు ఉండే ప్రాంతంల్లో గృహాల మధ్యలో మద్యం షాపునకు లైసెన్స్ ఇచ్చారని, ఎత్తివేయమని అనేక ప్రజా సంఘాలు కోరిన ప్రభుత్వం, అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ఈ మద్యం షాపు వల్ల విద్యార్థులు మహిళలు తీవ్ర ఒత్తిడికి మనస్థాపానికి గురై,శాంతియుత పద్ధతిలో వర్షం,ఎండ లెక్క చేయక నిరసన తెలియజేస్తు నారని వారికి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఎట్టి పరిస్థితుల్లో మద్యం షాపును వాకర్స్ రోడ్ లో తీసివేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో మద్యం సేవించే వారు ఎవరూ లేరని ఇతర ప్రాంతాల నుండి మద్యం సేవించేందుకు ఈ ప్రాంతానికి వస్తున్న వారు ఇక్కడ ఉన్నటువంటి యువతతో అనవసరంగా వాగ్వి వాదాలకు దిగటం అంత ద్వారా గొడవలు జరిగే పరిస్థితి ఏర్పడుతుందని దీనికి కారణం ప్రభుత్వం ఇక్కడ మద్యం షాప్ కు అనుమతి ఇవ్వటమే కనుక తక్షణం షాపును ఎత్తివేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన మరింత ఉధృతం చేస్తామని దానికి సిపిఐ తన సంపూర్ణ సహకారాన్ని అందించడమే కాక అన్ని రాజకీయ పార్టీలను ప్రజాస్వాలు కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా షాన్ వాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ నెల్లూరు నగర సిపిఐ నాయకులు లతీఫ్ అహ్మద్, షకీల్, వెంకటేశ్వర్లు, షాకిర, అశోక్, ఎస్ డి పి ఐ నాయకులు రఫీ, సందాని, లతోపాటు స్థానిక మహిళలు ఆయేషా, ఫరీదా, నూర్జహాన్, సహిదా, లతోపాటు పలువురు మహిళలు పాల్గొని గత 24 రోజులుగా వ్యక్తపరుస్తున్నామని ప్రభుత్వము నుండి జిల్లాలోని అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనాస్థానికశాసనసభ్యులు మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ అధికారులు చొరవ తీసుకొని తక్షణం ఈ షాపును ఇక్కడ నుంచి ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.

కాకాణి అవినీతికి గ్రావెల్ గనులే ఆనవాళ్లు

(మొదటి పేజీ తరువాయి)
ఆనవాళ్ళు గ్రావెల్ గుంటలు, మైనింగ్ గనులు అని తెలిపారు.త్వరలోనే నీ అవినీతి అక్రమాలను బయటపెట్టి నిన్ను కూటమి ప్రభుత్వం జైలుకు పంపడం ఖాయం గుర్తుపెట్టుకో కాకాణి అని జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య రామిరెడ్డి, మణి, తెలుగుదేశం పార్టీ నాయకులుబద్వేల్ ఏడుకొండలు, దూడల రాము, బద్వేల్ చిరంజీవి, ఎందోటి నారాయణ, ఏందోటి వెంకటేశ్వర్లు, పెంచలయ్య, తుమ్మతాటి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు బిజెపి నాయకులు సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నటుకుల సురేష్‌కు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి భరోసా

విశాలాంధ్ర -కావలి :ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆర్యవైశ్యులకు తోడుగా ఉంటారని ఆర్యవైశ్య నేతలు అన్నారు.నెల్లూరు జిల్లా కావలిలో మంగళ వారం రోజు పోలీస్ స్టేషన్ వద్ద ఆత్మహత్యాయత్యానికి పాల్పడిన ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నటకుల సురేష్ విషయం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దృష్టికి వెళ్లడంతో వెంటనే ఎమ్మెల్యే ఒకటో పట్టణ సిఐ కి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకొని సురేష్ కి న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఒకటో పట్టణ సీఐ విచారణ చేపట్టారు.లి లిఆర్యవైశ్యులు ,ఆర్యవైశ్య సంఘం, జనసేన నేతలు నటుకులసురేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య నేతలు మాట్లాడుతూ మంగళవారం జరిగిన సంఘటనలో సురేష్‌కి న్యాయం జరిగేలా ఎమ్మెల్యే స్పందించడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే స్వయంగా సురేష్ కి ఫోన్ చేసి మాట్లాడి ధైర్యం చెప్పడం జరిగింది, దీన్నిబట్టి ఎమ్మెల్యే కి ఆర్యవైశ్యుల పై ఎంత ప్రేమ ఉందొ చూపారని అన్నారులి లితప్పకుండా ఎమ్మెల్యే ఆర్యవైశ్య లులకు ఎప్పుడు తన సహాయ సహకారాలు అందిస్తారని, ఎమ్మెల్యే కావలికి రాగానే ఎమ్మెల్యేకు జరిగిన అన్ని విషయాలు చెప్పి సురేష్‌కి న్యాయం జరిగేటట్లు ఆర్యవైశ్య నేతలు భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ జరిగిన ఘటన దురదృష్టకరమని ఏదేమైనా మా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేటట్లు కృషి చేస్తానని తెలియజేశారు.లిఈ కార్యక్రమంలో 30వ వార్డు ఇన్చార్జ్ వేణుగోపాల్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు సీనియర్ నాయకులు తిరివీది ప్రసాద్, గోల్డ్,కుదవ షాప్ ల అసోసియేషన్ అధ్యక్షులు కోటరమేష్, మొగలపల్లి రాజా, సంఘం నేతలు ఓరుగంటి రామకృష్ణ, ఓరుగంటి సురేష్, గాదంశెట్టి మధు, 30వ వార్డు టీడీపీ నాయకులు పెసల పవన్ కుమార్ రాజా సుబ్బారావు, మునగ మురళి వేముల శివ వైభవ్ సురేష్, వైశ్య మిత్రులు వాయిగండ్ల వెంకటేశ్వరరావు, చవల మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చేవూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని చేవూరు రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షత న పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.వ్యవసాయ శాఖ పొలం బడి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం .ఈకార్యక్రమంలో జన్ వాడే విషయములో తప్పు చేయవద్దు జన్ మొదటి దుక్కిలోనే వేసుకోవడం మంచిది. దానిని ఎట్టి పరిస్థితుల్లో డప్పుతో కలిపి వాడకూడదు వదినయడల జింకుపాస్పెయిడ్ ఏర్పడి విష ప్రభావం ఏర్పడుతుంది. ఇది ఎ లుకలమందు. కాబట్టి జన్ , డప్పు వాడటానికి కనీసం 4 రోజుల వ్యవధి ఉండేలా చూసుకోవలన్నారు. ఈకార్యక్రమములో గ్రామ, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు పి .రఘు, రైతులు పాల్గొన్నారు.

దత్తత ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలి : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో అనాధ పిల్లల దత్తత పక్రియలోజాప్యం జరగకుండా త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు. గురువారం నెల్లూరు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని బాలలతో పని చేసే అన్ని శాఖల విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని అనాధ బాలల వసతి గృహాలు జె జె యాక్టు ప్రకారం 2015 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండాలని లేని పక్షంలో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వసతి గృహాల్లో ఉన్న బాలల కు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఆధార్ కార్డ్స్ లేని అనాధ పిల్లలకు విద్యాశాఖ,ఐటిడిఏ సహకారంతో ఆధార్ కార్డులు ఇప్పించాలన్నారు. బిక్షాటన చేసే కుటుంబాలను గుర్తించి వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి వారి పిల్లలకు ఆధార్ కార్డ్స్ చేపించి స్కూల్‌లో చేర్పించాలని సూచించారు. శిశు సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని తెలియజేశారు.బాలల సంరక్షణ కోసం పని చేస్తున్న విభాగాలన్ని సమన్వయం తో పని చేయా లన్నారు. ఫ్యాక్టరీ లలో బాలల పనిచేస్తున్నట్లయితే పకడ్బందీగా తనిఖీలు చేసి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ సమావేశం లో మహిళా శిశు సంక్షేమ అధికారి హేనసుజున్, జిల్లా బాలల సంరక్షణ అధికారి బీ. సురేష్, డి.ఎస్.పి రామారావు, సీఐ కృష్ణారెడ్డి, కార్మిక శాఖ డీ. వెంకటేశ్వరరావు, సమగ్ర శిక్ష పీఓ. ఉషారాణి, జె జె బి సభ్యులు శ్రీ వాళ్ళు. చెన్నయ్య సిడబ్ల్యూసి పర్సన్ మాధవి సభ్యులు నిహారిక, రాజ్యలక్ష్మి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలేంటి : వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా కల్చర్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గురువారం లోక్‌సభలో ప్రశ్నించారు. ముఖ్యంగా నెల్లూరులో ఎలాంటి కృషి చేస్తున్నారో వివరించాలన్నారు. ప్రతిపాదిత, లేదా నిర్మాణంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్ల సంఖ్య, వివరాలు, ప్రభుత్వం అందించిన నిధుల వివరాలుఆరా తీశారు. ఆక్వాకల్చర్ ఉత్పత్తులకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలవివరాలు తెలియజేయాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయమంత్రి రవ్‌నీత్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్లోని ఏలూరు, నెల్లూరు జిల్లాలతో సహా దేశవ్యాప్తంగా ఆక్వాకల్చర్ ఉత్పత్తుల ప్రాసెసింగ్‌ను పెంచడానికి, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన అమలు చేస్తున్నామన్నారు. కోల్డ్ చైన్ కాంపోనెంట్ స్కీమ్ కింద, అర్హత ఉన్న ప్రాజెక్ట్ వ్యయంలో 35% గ్రాంట్-ఇన్-ఎయిడ్ గా అందించ బడుతుందని వివరించారు. అలాగే క్లిష్టతరమైన, ఎస్‌టీ, ఎస్సీ లకు, ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌కు , స్వయం సహాయక సంఘాలకు 50శాతం గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా అందించబడు తుందని చెప్పారు. అత్యధికంగా 10 కోట్ల వరకు అందించబడు తుందని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ వాల్యూ చైన్ డెవలప్మెంట్ ప్రాజెక్ట కోసం, ఒక్కో ప్రాజెక్టు గరిష్టంగా 15 కోట్ల గ్రాంట్స్-ఇన్- ఎయిడ్ ఉంటుందిబీ మరియు స్వతంత్ర పోస్ట్-హార్వెస్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట కోసం, ఒక్కో ప్రాజెక్టు గరిష్టంగా 10 కోట్ల గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఉంటుందన్నారు. ఎఫ్‌పీఐల కోసం పీఎంకేజీ యొక్క ఏ కాంపోనెంట్ స్కీమ్ కింద రాష్ట్రాలవారీగా నిధులు కేటాయించలేదని స్పష్టం చేశారు.ఇప్పటివరకు ఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1186 మంది లబ్దిదారులకు గ్రాంట్- ఇన్-ఎయిడ్ కింద రూ.8560.62 కోట్లు అందించినట్లు పేర్కొన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 72 మంది లబ్దిదారులకు రూ. 777.95 కోట్లు గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా అందించినట్లు చెప్పారు. అలాగే ఏలూరు జిల్లాలో 3 యూనిట్లకు 20 కోట్లు, నెల్లూరులో 8 యూనిట్లకు 69.19 కోట్లు ఆమోదించినట్లు వివరించారు.

సౌర విద్యుత్తును వినియోగంలోకి తెచ్చిన జెమ్స్ పాఠశాల

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోనే మొట్ట మొదటి సారిగా సౌర విద్యుత్తును వినియోగంలోకి తీసుకువచ్చిన జెమ్స్ పాఠశాల. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద రాపూరు మండలంలో నే మొట్టమొదటి సౌర విద్యుత్ పవర్ గ్రిడ్ ను జెమ్స్ పాఠ శాల నం దు అమర్చడం జరిగింది.నెల్లూరు బాలాజీ నగర్ కి చెందిన ఆదిత్య సోలార్ ఎనర్జీ కంపెనీ వారి 3కె.డ బ్ల్యూ విద్యుత్ సామర్థ్యం గల ఈ పవర్ గ్రిడ్ నెలకి 360 యూనిట్స్ ఉత్పత్తి చేస్తుందని, ఇందుకు సంబంధించి రూ.78000కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ మరియు 80% వరకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రుణ సదుపాయం కల్పిస్తుందని జెమ్స్ పాఠశాల కరస్పాం డెంట్ మునీంద్ర రెడ్డి తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు గారు, ఫీల్డ్ ఆఫీసర్ ఆంజనే యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సమస్యలు విన్నవించిన భాజపానేతలు

విశాలాంధ్ర -కావలి :భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన గురువారం నాడు కావలి మున్సిపల్ కమిషనర్ ను కలిసి పట్టణంలోని పలు సమస్యలు గురించి విన్నవించడం జరిగింది. కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరు 14 ,15 వార్డుల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని తెలిపారు. పట్టణంలోని ట్రాఫిక్ సమస్యకు పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. అక్రమ లేఔట్లపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళికృష్ణ, ఓబీసీ పట్టణ అధ్యక్షులు వల్లెపు తిరుపతయ్య, యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి దేవండ్ల రాకేష్, నెల్లూరు సుభాష్ ,పాదర్తి సుబ్బారావు, మట్ట మల్లికార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ లెవెల్ కాంపిటీషన్‌కి జిల్లా మార్షల్ ఆర్ట్ విద్యార్థులు సెలెక్ట్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :స్పై మార్షల్ ఆర్ట్..7వ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ ఈనెల 24వ తేదీ విజయవాడలో జరిగింది ఈ పోటీలకు నెల్లూరు నుంచి జిల్లా సెక్రెటరీ అయినా వి. ఆదినారాయణ ఆధ్వర్యంలో 9 మంది క్రీడాకారులు పాల్గొని ఐదు(5) గోల్డ్ మెడల్స్ ను మూడు(3) సిల్వర్ మెడల్స్ ను ఒకటి(1) బ్రాంచ్ మెడల్స్‌ను పొంది.. అండర్ -11 , బాలికల విభాగంలోఎన్.అభిజ్ఞ శ్రీ కిరణ్, బాలుర అండర్ -11 విభాగంలో.. ఎస్ కె. హుజైఫ్ ఉల్ ముబారక్.. డిసెంబర్ 7,8,9, తేదీలలో హర్యానాలో జరగబోతున్న నేషనల్ లెవెల్ కాంపిటీషన్‌కి సెలెక్ట్ అయ్యారని జిల్లా సెక్రెటరీ వి. ఆదినారాయణ తెలియజేశారు.

గుడ్లూరులో ఎరువుల షాపులను తనిఖీ చేసిన ఇంటర్నల్ స్కాడ్ అధికారులు

విశాలాంధ్ర-గుడ్లూరు : స్థానిక గుడ్లూరు లోని ఎరువుల షాపులను ఇంటర్నల్ స్కాడ్ తనికీ చేయడం జరిగింది. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఫెర్టిలిసర్స్ షాపు నందు రిజిస్టర్స్, బిల్ బుక్స్, స్టాక్ నిల్వలు పరిశీలించి బ్యాలెన్స్ కానటువంటి 200 యూరియా బస్తాలను తాత్కాలిక అమ్మకం నిలుపుదల చేసారు. పూర్తి విలువ రూ.53,200/- ఈ తనికీ లో ఎస్టిఎల్ నెల్లూరు కన్నయ్య , నెల్లూరు ఎంఏఓ నాగమనోహర్, కావలి ఎంఏఓ లలిత తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు: సిడిపిఓ

విశాలాంధ్ర -మనుబోలు:బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాలిని అవగాహన సదస్సు నిర్వహించామని వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి తెలిపారు. మనుబోలు మండలం వడ్లపూడి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికట్టేందుకు అవగాహనకార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా 18 ఏళ్ల లోపు ఆడపిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లో వివాహాలు చేయకూడదని వారిని తల్లిదండ్రులు చదివించేందుకు బడులకు పంపాలని సూచించారు. బడులు మానిపించి బల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా వివాహాలు చేస్తుంటే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని కోరారు. కాబట్టి ప్రతి ఆడపిల్ల చదువుకుని శారీరక మానసిక కుదుటపడ్డాక వివాహాలు చేసుకోవాలని కోరారు. టోల్ ఫ్రీ నంబర్ 1098, 100, 112, 181 తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు: సిహెచ్ రమణమ్మ, పద్మజ,ఆది నారాయణమ్మ, భాగ్యమ్మ, పద్మజ, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, అంగన్వాడి వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

హుండాయ్ కంపెనీకి 40 మంది ప్రకాశం విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రెండు లక్షల రూపాయల వార్షిక వేతనంతో 40 మంది ఫైనల్ యర్ విద్యార్థులు హ్యూండాయ్ ఎంపికైనట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. గురువారం కంపెనీ హెచ్ఆర్ మౌలాలి, కుతుబ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 77 మంది విద్యార్థులు హాజరు కాగా 40 మంది ఉద్యోగా అర్హులుగా నిర్ణయించారని డాక్టర్ విజయ శ్రీనివాస్ తెలిపారు ఏప్రిల్ నెలలో హైదరాబాదులోని హ్యూండా కంపెనీలో జాయిన్ కావలసిందిగా మౌలాలి పేర్కొన్నారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీకి ఒకేసారిగా 40 మంది విద్యార్థులకు ఎంపిక కావడం కాలేజీ విద్యార్థులు సమర్థతకు తార్కానమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ కార్యకలాపాలను మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే.కోటయ్య, ప్లేస్మెంట్ ఇంచార్జి సాహిత్య, ప్లేస్మెంట్ కార్యాలయ ఇంచార్జి సుమలత పర్యవేక్షించారు.

సర్వే సిబ్బందికి సహకరించండి ఎంపీడీవో

విశాలాంధ్ర-ఉదయగిరి :హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని స్థానిక ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూప్రతి ఒక్కరూ హౌస్ హోల్డ్ మ్యాపింగ్, ఎన్ పి సి ఐ తప్పని సరి అని మండలంలోని 17 పంచా యతీల్లో ప్రజలు తప్పనిసరిగా ఈనెల 30వ తేదీలోగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సర్వే చేస్తున్న సిబ్బందికి సహరించి ప్రతి ఒక్కరు మ్యాపింగ్ చేయించుకోవాలన్నారు. దీనివల్ల ప్రభుత్వం ద్వారా అందె సంక్షేమ కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా అర్హులైన లబ్ధిదారులకు అందుతాయన్నారు. ఈ విషయాన్ని గమనించాలని సకాలంలో కుటుంబ సభ్యులతో సర్వేను పూర్తి చేయించుకోవాలని ఆయన కోరారు.

పీడీఎస్ యూ విద్యార్థి సంఘం పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయండి :యం.సునీల్ పిలుపు

విశాలాంధ్ర -కావలి : కందుకూరు పట్టణంలో డిసెంబర్ 1వ తేదీన జరిగే పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గురువారం కావలి పట్టణంలో పీడీ ఎస్ యూ సభ గోడ పత్రికలను పీడీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్ .సునీల్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యూ నిర్మాత కామ్రేడ్.జార్జ్ రెడ్డి ఉస్మానియా క్యాంపస్ లో ప్రగతిశీల బావుట ఎగురవేశాడని అలాగే అణగారిన విద్యార్థి లోకాన్ని మేల్కొలిపి విప్లవం వైపు ఆకర్షితులయ్యేలా కృషి చేశారన్నారు. ఈ క్రమంలోనే ఉస్మానియా క్యాంపస్లో జార్జి రెడ్డిని దారుణంగా హత్య చేశారని తదనంతరం కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ జార్జి రెడ్డి వారసత్వాన్ని అందుకున్నాడన్నారు. సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల డిసెంబర్ ఒకటో తేదీన పిడిఎస్యు అర్ధ శతాబ్ది ఉత్సవాల మహాసమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ప్రసాద్,నరేష్,చందు, భాస్కర్, మల్లికార్జున్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాటికి నేటికి భవిష్యత్తుకు బలహీనవర్గాల గొంతుగా పూలే

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ :భారత సమాజ తొలి సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే 134వ వర్ధంతి కార్యక్రమం సిపిఐ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య హాజరయ్యారు అనంతరం పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఆశయాలు కొనసాగిస్తామని సామాజిక విప్లవాన్ని సాధిస్తామని సిపిఐ నాయకులు నివాళులర్పించారు.మాల కొండయ్య మాట్లాడుతూ శతాబ్దం క్రితం భారత సమాజంలో సామాజిక అసమానతలు బడుగు బలహీన వర్గాలపై దురాగతాలు దాడులు మహిళలు వంటింటికే పరిమితమైన ఆనాటి సమాజానికి ముఖ్యంగా బలహీన వర్గాలకు దిక్సూచిగా ఫూలే తన అడుగులు సామాజిక విప్లవం వైపు వేసి ఆధునిక భారత సమాజంలో తొలి సామాజిక విప్లవకారుడుగా తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అడుగులు వేశారన్నారు. మహిళలు వంటింటికే పరిమితమైన కాలంలో తన భార్యకే విద్య నేర్పి భారత దేశంలో తొలి మహిళ పాఠశాల ఏర్పాటుచేసిన మహిళా పక్షపాతి అని కొనియాడారు. ఆయన అందించిన ఆ ఉద్యమ స్ఫూర్తి సామాజిక హక్కుల సాధన నేటికీ నా నాటికి నేటికి భవిష్యత్తుకు గొంతుకై తమ హక్కుల సాధన కోసం బలహీనవర్గాలు ముందుకు సాగటం ఆయన అందించిన స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బూసి సురేష్ బాబు ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎర్రం శెట్టి ఆనందమోహన్, సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ, ఉప్పుటూరి మాధవరావు, నీలి శెట్టి నరసయ్య, దుర్గాప్రసాద్, బాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు నూరుబాషా సంఘం నివాళి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జ్యోతి రావు పూలేకు నూరుబాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ గురు వారం జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతు స్వతంత్రం వచ్చినప్పటి నుండి నూరుబాషాలు ఇప్పటికి వెనుక బడి ఉన్నారన్నారు. చట్ట సభలలో ఒక్కరికి కూడా ఇంత వరకు ఏ రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత వెనుక బడిన ఉన్న దూదేకుల జాతిని గుర్తించి అభివృద్ధికి కార్పొరేషన్ను ఏర్పాటు చేసి సబ్సిడీ లోన్లు మంజూరు చెయ్యాలని ప్రభత్వాన్ని కోరారు.

దేశ్ కా ప్రకృతి పరీక్షా అభయాన్లో పేర్లు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-జలదంకి : దేశ్కా ప్రకృతి పక్షా అభయాన్ యాప్ ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని, ఈ యాప్ లో ప్రతి ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ చంద్రశేఖర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు దేశ్ కా ప్రకృతి పరీక్ష పై అవగాహన కల్పించారు. ఈనెల 26వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ లోపు ప్రతి ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ జోనల్ చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డితో గంగిశెట్టి

విశాలాంధ్ర-రాపూరు:ఆర్టీసి జోనల్ చెర్మన్ సన్నపు రెడ్డి సురెష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాపూరు ఏఎంసి మాజీ వైస్ చైర్ పర్సన్ గంగిశెట్టి. వెంకటేశ్వర్లు కూటమి ప్రభుత్వం ఈమధ్యన ప్రకటించిన నామినేటెడ్ పోస్టో ఆర్టీసీ జోనల్ చైర్మెన్గా ఈ మధ్యనే పదవి బాధ్యతలు స్వీకరించారు. బిజెపి విధేయుడుగా దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాలలో ఉంటూ, నెల్లూరు జిల్లా వాసిగా కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడిగా ఉన్న సురేష్ రెడ్డి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే సంఘసంస్కర్తగా ఎన్నో సేవలు అందించారన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు కృషిచేసి సమాజంలో అసమానతలపై, అంటరానితనంపై, అస్పృశ్యత, కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా సాధికారత కోసం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగ రాజు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, షేక్ రఫీ, మహర్షి శ్రీను, షేక్ రూబీ, కూనం నరేంద్ర, చుండూరి శ్రీనివాసులు, ముచ్చు వేణు, షేక్ సలాం, మోదడుగు వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, పసుపులేటి రమణయ్య, చిత్తారి మల్లికార్జున, పువ్వాడి వెంకటేశ్వర్లు నాదెండ్ల మధు నాయకులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సామాజిక వేత్త బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి సత్యశోదకుడు మహాత్మ ఫ్లులే 135 వర్ధింతి సందర్భంగా కావలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఫ్లులే విగ్రహానికి శుక్రవారం సిపిఐ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు దమ్ము దర్గాబాబు మహబూబ్ భాషాలు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాహత్మ జ్యోతి రావు పూలే స్త్రీలకు విద్య ఎందుకు అంటున్న రోజుల్లో స్త్రీల కోసం పాఠశాలలను ప్రారంభించి విద్యబుద్ధులు నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అన్నారు. సమాజంలోని అసమానతలపై రాజీ లేని చేశారని బడుగు బలహీన వర్గా జీవితల్లో వెలుగు నింపిన సంస్కర్త బడుగు అభివృద్ధి కోసం ఆయన కృషి చేశారన్నారు. మహాత్మ ఫ్లులే అలోచనలను ఆచరిస్తూ ఆయన ఆశయాలను సాదించడమే అయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

మాజీ ఎంపీటీసీకు వైకాపా నేతల పరామర్శ

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు మాజీ ఎంపీటీసీ చలగల దయాకర్కు ఇటీవల పితృవియోగం కలిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, పిడూరు మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, జట్లకొండూరు ఉపసర్పంచ్ ఆవుల తులసీరామ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుంజి రమేష్ వేరువేరుగా చలగల దయాకర్ను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఇంకా ఈ పరామర్శలో రాజారెడ్డి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

సిద్ధ వరం గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం-ఏ ఓ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని సిద్ధవరం గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి సోము సుందరం తెలియ జేసారు.రైతులు ఈ రభీ సీజన్ లో వారి పంటను డ్రంసీడర్పద్ధతి విత్తుకోవాలని ఈ పద్ధతి ద్వారా ఎకరాకు 10కిలోల విత్తనం సరిపోతుందన్నారు. నారు, వరినాట్లకు అయ్యే ఖర్చు రూ.5 వెల నుంచి రూ.6 వెల వరకు తగ్గించు కోవచ్చునని రైతులకు డ్రం సీడర్ పద్ధతి ద్వారా వెసుకోవాలనుకునె రైతులు బి. వేంకటాద్రి రైతు సిద్ధవ రం రైతు వద్ద వున్నవి వారి ఫోన్ నెంబర్ 9346399406 సంప్రదిం చాలని ఏఓ సోము సుందరం తెలియ జెశారు.రాపూరు మండలంలో ఈ సీజన్లో 250 ఎకరాలు మిను ము రైతులు సాగు చేస్తున్నారు. మినుము పంటలో శెనగ పచ్చ పురుగు, పోగాకు అద్దె పురుగు ఆశించడం జరంగుతుంది.వీటి నివా రణకు ఎకరాకు నోవాలూరాన్ 250 ఎంఎల్ ం250 ఎంఎల్ క్లోరో పైరిఫాస్ 50ఈసి పిచ్చికారి చెయవ లెనని రాపూరు మండల వ్యవసా యశాఖ అధికారి సోము సుందరం తెలియ జేసారు.

జ్యోతిరావు పూలేకు ఏపీ చేతి వృత్తుల సమన్వయ కమిటీ నివాళి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జ్యోతిరావు పూలే 131వ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతామని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ తెలిపింది.చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ చేతి వృత్తుల సమన్వయ కమిటీ నాయకులు గుంజి దయాకర్ వృత్తిదారుల సంఘం రాష్ట్రనేతలు కటికాల వెంకటే శ్వర్లు జిల్లా కన్వీనర్, కోడూరు వెంకట కృష్ణయ్య, తిరుపతి పెంచ లయ్య రజక వృత్తిదారులు ఆర్ కోదండరామిరెడ్డి వృత్తిదారుల సంఘం, గోపసాని రమేష్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం, బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు వడ్డెర వృతిదారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్చిలోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి :పిడి వేణుగోపాల్

విశాలాంధ్ర-మనుబోలు:మార్చిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధి దారులకు జిల్లా హౌసింగ్ పిడి వేణు గోపాల్ సూచించారు. గురువారం ఆయన మనుబోలు మండలం కాగి తాలపూరు లేఔట్‌ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం ఈ లేఔట్ ను సందర్శించి లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు ఎంపీడీవోతో చర్చించి స్వయం సహాయక సంఘాల నుండి వచ్చే 35000 కాకుండా అదనంగా మరో 50 వేలు ఇచ్చేందుకు ప్రణాళిక రచించామని తెలిపారు. గత ఎన్నికల అనంతరం లబ్ధిదారుల్లో నగదు జమ అవుతుందా లేదా అని ఆందోళన మొదలైందని గౌరవ ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆశీస్సులతో ఇళ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతుందని తెలిపారు. గతంలో కన్నా ఇసుక విరివిగా అందుబాటులో వచ్చేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మనుబోలు మండలంలో 1200 ఇల్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మార్చిలోగా పూర్తి చేసేందుకు లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఆయన వెంట ఏఈ భాస్కర్, కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి,లబ్ధి దారులు తదితర సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు గోల్, రోల్ కలిగి ఉండాలి- డీఈఓ ఆర్.బాలాజీరావు

విశాలాంధ్ర-రాపూరు:విద్యార్థులు గోల్, రోల్ కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. బాలాజీ రావు పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన రాపూరు మండలం గోనుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలందరూ రెండు అంశాలను కలిగి ఉండాలన్నారు. ఒకటి గోల్ రెండవది రోల్ అని అన్నారు. గోల్ అనగా విద్యార్థి విద్యున్నత స్థాయిలో తను ఆశించిన స్థాయిని చేరుకోవడమని చెప్పారు సమాజానికి రోల్ మోడల్ గా విద్యలోనూ, సమాజసేవలోనూ ముందుండాలని అదే విద్యార్థి దశ పరిపక్వానికి సూచన అని భావి జీవితంలో ఈ రెండు ఆశయాలను సాధించిన వారు ఉ న్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొ న్నారు. విద్యార్థులు అందరూ తమ తమ గోల్ ను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బయాలజీ ఉపాధ్యాయుని కవిత తన స్వనిధితో ఏర్పాటు చేసిన పుస్తకాలను 10వ తరగతి విద్యార్థులకు బహుకరించారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జరిపిన క్విజ్ పోటీలలో గెలుపొందిన లక్ష్మీదేవి బృందానికి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వివిధ రకాల ప్రశ్నలతో పిల్లలను పలకరించారు. విద్యార్థుల సమాధానాలకు సంతృప్తి చెందారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరంధామయ్యను ఆయన శాలువా కప్పి పూల మాలతో సన్మానించారు. మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు మధ్యాహ్న భోజనము మెనూ ప్రకారం పరిశీలించి రుచి చూచారు. పిల్లలకు ఆయన స్వయముగా వడ్డించారు. భోజన పథకం నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావుని శాలువా కప్పి పూల మాలలతో సన్మానించారు. పాఠశాల నిర్వహణ నిర్వహణ పట్ల ఆయన పూర్తిస్థాయిలో సంతృప్తి చెందారు. తదనంతరం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తిని అందించే సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు గుండవోలు శ్రీనివాసులు, షేక్. జిలాని భాషా, ఆచార్య నాగేంద్రకుమార్, శేషగిరి రావు, పరంధా మయ్య, విజయలక్ష్మి, దేవి, కె.వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, సుధాకర్, అనిల్‌కుమార్, గౌస్ మొహిద్దిన్, మధ్యాహ్న భోజన నిర్వహణ సిబ్బంది శంకరమ్మ, ఆయమ్మ ఆదిలక్ష్మి, వాచ్మెన్ - శ్రీహరి విద్యార్థులు పాల్గొన్నారు.

బేతనీపేటలో సిమెంట్ రోడ్లకు శ్రీకారం

విశాలాంధ్ర- బిట్రగుంట:బోగోలు మేజరుపంచాయితీ బేతనీయపేటలో గురువారం బోగోలు పంచాయితీ తెలుగుదేశంపార్టీఇంచార్జ్ చిలకపాటి వెంకటేశ్వర్లు సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బేతనీయపేటకు మంజూరైన సుమారు 7 లక్షలనలభైవేల రూపాయల విలువగల 210మీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు గోచిపాతలసంజయ్, శ్యాంసుందర్, గుంటగాని రాజా, సుభాని, వినోద్, బంక ఫిలిప్,అనిల్, జయానందం, విజయ్, ఫిలోమాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాటయోధుడు, సంఘ సంస్కర్త పూలే : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారతదేశ సామాజిక ఉద్యమ చరిత్రలో మహాత్మా జ్యోతిరావు పూలే స్థానం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనకు, బాలికా విద్య కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ప్రతిఒక్కరూ కూడా పూలే అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, కలెక్టరేట్ ఎవో విజయ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే మినీ బైపాస్లోని పూలే విగ్రహానికి పలువురు బీసీ సంఘ నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దఎత్తున నేతలు పాల్గొని పూలేకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి ప్రసూన, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె సుధాకర్, సూపరింటెండెంట్ బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిధిలోని సింగణపల్లి అటవీ ప్రాంతంలో తరలించడానికి సిద్ధం గా ఉంచిన 10ఎర్ర చందనం దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఆత్మకూరు అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని పిడత పోలూరు పంచా యతీ కట్టకింద వడ్డీ పాలెంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో ముద్దాయి నెల్లూరు వెంకటరమనేను అరెస్టు చేసినట్టు కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ గురువారం విలేకరులకు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు పద్మ నిందితుడు నెల్లూరు వెంకటరమణయ్యకు 30 వేల రూపాయలను గతంలో అప్పుగా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అప్పు తీర్చేసిన వెంకట రమణయ్య అదే రోజు రాత్రి ఆమె ఇంట్లో దొంగతనం చేసేందుకు వెళ్ళగా అక్కడ ఆరు లక్షల రూపాయలు ఉండడంతో మొత్తం తీసుకుని వెళ్లాడు అని తెలిపారు. అయితే నిందితుడు వ్యసనాలకు బానిసై ఇలా చేశాడని ఆయన తెలిపారు. అలాగే గతంలో కూడా ఇతనిపై ఎలాంటి కేసులు లేవని వారు తెలిపారు. గురువారం మధ్యాహ్నం నెల్లూరు ముత్తుకూరు రోడ్డు పెడత పోలూరు సెంటర్ వద్ద నిందితుడు వెంకట రమణ అరెస్ట్ చేసినట్టు ఆయన తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో దొంగతనం చేసిన వ్యక్తిని తక్కువ సమయంలో చేదించిన ముత్తుకూరు ఎస్సై విశ్వనాథరెడ్డిని, కృష్ణపట్నం పోర్టు ఎస్సై శ్రీనివాసులు రెడ్డిని, సిబ్బందిని సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ అభినందించారు. అలాగే కేసును త్వరితగతినషేదించి రికవరీ చేసినందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, రూరల్ డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి సూచన మేరకు సిబ్బందికి రివార్డులను అందజేశారు.

బాల్య వివాహాలపై తల్లులకు,కిశోరి బాలికలకు అవగాహన

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాజుపాళెం ఎస్టి కాలని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ రాపూరు ప్రాజెక్టు సిడి పిఓ సునంద పర్యే క్షణలో సూపర్ వైజర్ అనుపమ రాజెశ్వరి అద్వార్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో భేటీబచావో భేటీ పడావో, బాల్య వివాహాల నివారణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, రక్తహీనత మరియు రుతుస్రావ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు.బాలవివాహాల నిరోధకచట్టం2006, మహిళలు, బాలల సంరక్షణకై ప్రభుత్వం ఏర్పాటుచేసిన 1098, 181, 112 హెల్ప్ లైన్ నెంబర్లు ద్వారా ఏర్పాటుచేసినరక్షణ వ్యవస్థ గురించితెలియజేప్పారు. ఈ కార్యక్రమంలో తల్లులు,కిశోరి బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన దీక్షా స్వాములు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని చుండి, వలేటి వారిపాలెం మధ్యలో ఉన్న రామలింగేశ్వరస్వామి దేవస్థానం నుండి గురువారం అయ్యప్ప దీక్షా స్వాములు శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు. 41 రోజులపాటు దీక్ష కాలం ముగించుకొని గురుస్వాములచే ఇరుముడి కట్టుకొని స్వామియే శరణమయ్యప్ప అంటూ నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు. శివాలయం పూజారి కొండవీటి చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఇడుముడి కార్యక్రమం జరిగింది. శబరిమలై తరలిన వారిలో స్వాములు గద్దగుంట రమణయ్య, చౌడబోయిన రవి, బండి నాగరాజు, కల్లూరి రాంమోహన్,భూదాల పవన్ గోళ్ళ సతీష్, దుద్దూరి అనిల్, కూరపాటి మోహన్, భూదాల మహేష్, లింగాల చిన్నకృష్ణ, పందిళ్ల హర్ష, దోసకాయలపాటి మధు, పొట్లూరి సుధాకర్, చుండి మహేష్ తదితరులు స్వాములు శభరి మలకు బయలుదేరారు. స్వాములను కుటుంబ సభ్యులు, భక్తులు, మహిళలు, గ్రామస్తులు మంగళహారతులతో ఘనంగా సాగనంపారు.

ముదివర్తి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి : సర్పంచ్ నిర్మల

విశాలాంధ్ర-విడవలూరు : మండల పరిధిలోని ముదివర్తి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ముదివర్తి సర్పంచ్ విడవలూరు నిర్మల తెలిపారు. గురువారం విడవలూరు ఎంపీడీవో కార్యాలయంలో దళిత బహుజన నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత సర్పంచి మహిళా మహిళా నయనతారను పంచాయతీ కార్యాలయం నుండి బయటకి వెళ్ళమనటం ఎంతవరకు సమంజసమని ఆమె అన్నారు ఈ విషయమై త్వరలో జిల్లా అధికారులను కలుస్తామని ఆయన తెలిపారు జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ ఎంబటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ను కార్యాలయంలోనికి రావద్దు అనడం కార్యదర్శి శ్రీనివాసులు అనడం సరికాదని పద్ధతి తెలుసుకొని మాట్లాడాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో దళిత నాయకులు సాల్మన్ రాజు బి శ్రీరామ్ అశోక్ పల్లం శేషమ్మ, నాయకులు పాల్గొన్నారు.

ముసునూరు స్కూల్‌ను విజిటింగ్ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర- కావల్ రూరల్: కావలి పట్నంలోని ముసునూరు ఎస్టి కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాలను కావలి విద్యాశాఖ అధికారి గోవిందా గురువారం సందర్శించారు.స్కూల్లో గల పిల్లల సామర్థ్యాలు టీచర్ల బోధన విధానం పరిశీలించారు. ఆ పిదప స్కూలు రికార్డులను మరియు లాంగ్ ఆబ్సెంటీస్ గుర్తించి టీచర్లకు తగిన సలహాలు ఇచ్చారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలించారు. పిల్లలు పరిశుభ్రంగా ఎలా ఉండాలి శుభ్రమైన దుస్తులు ధరించాలని పిల్లలకు అవగాహన కలిగించారు.